యన్.టి.పి.సి ఆధ్వర్యంలో తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు నిర్మించి 2వ దశ (3 × 800 మెగా వాట్స్) ఫీజిబులిటీ రిపోర్టుకు కేంద్రం ఆమోదించింది.

విద్యుత్ తీసుకోవడానికి అంగీకారం తెలిపిన రాష్ట్రప్రభుత్వం ఇంకా పి.పి.ఎ చేయలేదని తెలిపిన యన్.టి.పి.సి.

శక్తి పథకం క్రింద 2400 మెగావాట్స్ కు కోల్ లింకేజిని సింగరేణి ద్వారా అందించేందుకు స్టాండింగ్ లింకేజి కమిటి (లాంగ్ టర్మ్) ఆమోదం.

రాష్ట్ర విభజన చట్టంలో భవిష్యత్తులో తెలంగాణ విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని యన్.టి.పి.సి ద్వారా **4000** మెగావాట్స్ థర్మల్ ప్రాజెక్టు నందించి అందులో **85%** విద్యుత్ రాష్ట్రానికే కేటాయించాలని, అలాగే బొగ్గు కేటాయింపు నుండి అన్ని ఆమోదాలు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని నిర్దేశించారు.

దాని ప్రకారం నిర్మించిన తొలి దశ (**2 × 800** మెగా వాట్స్) తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టును ప్రధాని నరేంద్రమోడీ ఇటీవల జాతికి అంకితం చేశారు.

**2016-17** లో యన్.టి.పి.సి ఈ ప్రాజెక్టు రెండవ దశను రూ.**17739** కోట్ల అంచనాలతో రూపొందించగా కాగా **2022-23** సం॥ ధరలతో తిరిగి మదింపు చేయవలసి ఉన్నదని పి.పి.ఎ.కి (బి.ఆర్.యస్ ప్రభుత్వం) ముందుకు రాలేదని తెలిపింది.

ఆర్.టి.ఐ ద్వారా యన్.టి.పి.సి అందించిన తాజా సమాచారం ప్రకారం **2023** అక్టోబరు నుండి జనవరి **29**వ తేదీ వరకు తెలంగాణ ప్రభుత్వానికి **3** లేఖలు వ్రాయడం జరిగింది. దేశంలో విద్యుత్ డిమాండ్ పెరిగిన సంగతి మీకు తెలిసినదే, పెరిగే డిమాండ్‌ను సమయానుకూలంగా విద్యుత్ అవసరాలను అందుకొనేందుకు వీలుగా యన్.టి.పి.సి థర్మల్ కెపాసిటి పెంచాలిన నిర్ణయించినట్లు తెలిపారు.

తెలంగాణ స్టేజ్.**2** అందులో ఒక భాగమని ప్రాజెక్టుకు ఫైనాన్సియల్ క్లోజర్స్‌తో పాటు ఇన్‌వెస్ట్‌మెంటు ఆమోదానికి పి.పి.ఎ చేయడంపైనే ఆధారపడి ఉందని అందుకు వీలుగా పి.పి.ఎ చేయవలసి ఉందని తెలిపారు. ప్రాజెక్టులో ఉత్పత్తి అయ్యే **2400** మెగావాట్లను పూర్తిగా తీసుకుంటామని మీరు వ్రాతపూర్వకంగా ఇచ్చి త్వరలో పి.పి.ఎ చేయించకపోతే ఇతర రాష్ట్రాలకు ఆఫర్ చేయడం తప్ప మరో మార్గం లేదని ఈ ఏడాది జనవరి **9**న తెలంగాణ రాష్ట్ర పవర్ కో ఆర్డినేషన్ కమిటీకి వారికి లేఖ వ్రాసినప్పటికీ ఏ విధమైన స్పందన లేదు.

యన్.టి.పి.సి జనవరి **29**న ఘాటుగా వ్రాసిన మరొక లేఖలో తెలంగాణ రాష్ట్రానికి చివరి అవకాశం ఇస్తున్నామని అందుకు ఫిబ్రవరి **10**వ తేదీ లోగా స్పందించకపోతే ఇతర రాష్ట్రాలతో ఒప్పందం చేసుకుంటామని హెచ్చరించింది. రాష్ట్ర ప్రభుత్వ వర్గాల నుండి నాకు అందిన సమాచారం ప్రకారం ఫిబ్రవరి ఆఖరులో యన్.టి.పి.సి కి ఒప్పందం చేసుకుంటామని లేఖ వ్రాసినట్లు తెలిసింది. కాని యన్.టి.పి.సి మార్చి **20**వ తేదీ వరకు తెలంగాణ ప్రభుత్వం పి.పి.ఎ చేయలేదని తెలిపించి.

యన్.టి.పి.సి ప్రాజెక్టు ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌కు తొలి యాడాదికి ఫిక్స్‌డ్ చార్జీల క్రింద రూ 2.07 పై, వేరియబుల్ చార్జీలు రూ.2.05 పై. వెరశి మొత్తము రూ.4.12 పై కె.డబ్లు.హెచ్ గా పేర్కొంది. తుది టారిఫ్ కేంద్ర ఎలక్ట్రిసిటి రెగ్యులేటరి కమీషన్ నిర్ణయిస్తుందని తెలిపింది. ఈ ప్రాజెక్టుకు తెలంగాణ ప్రభుత్వం ఎల్లంపల్లి బ్యారేజ్ ద్వారా గోదావరి నీటి మంజూరుకు సిఫార్సు చేసిందని అది సి.డబ్ల్యు.సి ఆమోదం కోసం ప్రాసెస్‌లో ఉందని, అలాగే ఈ ప్రాజెక్టును ఆమోదించాలని గత 15 నెలలుగా తెలంగాణ ప్రభుత్వం నుండి ఎలాంటి విజ్ఞప్తులు, విజ్ఞాపనలు ఇప్పటి వరకు తమకు అందలేదని తెలిపింది. అలాగే ఇతర రాష్ట్రాలతో కూడా తాము నేటికి పి.పి.ఓ చేసుకోలేదని, టెక్నికల్ స్టడీ పురోగతిలో ఉన్నదని తెలిపింది.

రాష్ట్ర ప్రభుత్వంపై ప్రాజెక్టు నిర్మాణానికి రూపాయి భారం లేకుండా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌లో 85% విద్యుత్ ఇస్తామన్నా గత 6 సం॥లుగా పి.పి.ఎ చేసుకోకుండా చివరికి కేంద్రం హెచ్చరికలు జారీచేయాల్సిన స్థితికి రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి.

తొలిదశ వలన 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని ప్రాజెక్టుపై జనవరి వరకు 11572 కోట్లు ఖర్చుచేశామని రోజుకు 2632 మంది కాంట్రాక్టు కార్మికులు, ఎగ్జిక్యూటివ్ కేటగిరిలో 187 మంది పనిచేసినట్లు యన్.టి.పి.సి తెలిపింది.

రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుకు కీలకమైన పి.పి.ఎను త్వరితగతిన చేయాలని తద్వారా ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఆమోదిస్తామని యన్.టి.పి.సి తెలిపింది.

ఇనగంటి రవికుమార్
సీనియర్ జర్నలిస్ట్,
R.T.I ACTIVIST,
సెల్ : 9440053047